# శ్రవణలోపం
## (చెవిటితనము)
## కారణాలు – జాగ్రత్తలు

Sravan Project

*We all can hear ...*

గౌతు లచ్చన్న బలహీన వర్గాల సంస్థ (గ్లో)

GLOW

**శ్రవణ్ ప్రాజెక్ట్**

అందరం వినగలము ...

## చెవిటితనము రావాడానికి గల కారణాలు

## శిశువు పుట్టడానికి ముందు

- వంశ పారంపర్యంగా చెవుడు రావడం.
- మేనరికపు పెళ్లిళ్ళు చేసుకోవడం. (సన్నిహిత రక్త సంబంధీకుల మధ్య పెళ్లి)
- రక్త దోష సమస్యలు.
- తల్లి శారీరక బలహీనత మరియు అంటు వ్యాధులతో బాధపడటం.
- శిశువు గర్భంలో ఉండగా సిఫిలిస్, మమ్స్, రుబెల్లా మొదలగు జబ్బులకు గురికావడం.
- తల్లి అధికంగా మధ్యపానం, మత్తు పదార్థాలు సేవించడం.
- తల్లి మరియు బిడ్డ రక్తము యొక్క ఆర్.హెచ్. ఫేక్టర్ కలవకపోవడం.
- ఎక్స్‌రే కిరణాలకు గర్భస్థ శిశువు గురికావడం.
- ఎక్కువ మోతాదులో యాంటిబయాటిక్ మరియు ఆటోటాక్సిక్ మందులు (వినికిడి తనాన్ని లోపింప చేయునవి) వాడడం.

## ప్రసవమయేటపుడు

- పూర్తి నెలలు నిండకనే పుట్టడం.
- ప్రసవ సమయంలో ప్రాణవాయువు కొరత.
- పుట్టిన వెంటనే శిశువు ఏడవకపోవడం.
- పుట్టిన శిశువు బరువు 1200 గ్రాముల కన్నా తక్కువ ఉండడం.
- పుట్టిన తరువాత బలహీనంగా ఏడవడం లేక ఆలస్యంగా ఏడవడం.
- ప్రసవం కష్టమైనప్పుడు

## పుట్టిన తరువాత

- పుట్టిన తరువాత జాండీస్ (కామెర్లు), మధుమేహం, రక్తపోటు, విపరీతమైన జ్వరం, మూర్ఛ వ్యాధులకు లోనుకావడం.
- కోరింత దగ్గు, గొంతు వ్యాధి, తట్టు, టి.బి., మమ్స్, అమ్మవారు, మెదడు వాపు క్షయ, వైరల్ జ్వరము మొదలగు అంటువ్యాధులకు లోను కావడం.
- చెవిలో వాపు, చీము కారడం లాంటి జబ్బులను అశ్రద్ధ చేయడం.
- ఎక్కువ కాలం వరకు యాంటీ బయాటిక్, ఆటోటాక్సిక్ మందులు వాడడం.
- చెవికి లేదా తలకు బలమైన గాయాలు తగలడం.
- చెవితో సంబంధం గల నరానికి వాపు రావడం.
- పెద్ద చప్పుళ్ళు శబ్దాలు తరచుగా వినటం.
- వృద్ధాప్యం.
- వంశపారపర్య కారాణాల వలన

## ఇందులో తెలిపిన జాగ్రత్తలు పాటించడం వల్ల చెవిటితనం చాలా వరకు నిరోధించవచ్చు.

- గర్భిణీ స్త్రీలు అంటువ్యాధులతో బాధపడువారితో ఎడాన్ని పాటించడం.
- మేనరికపు పెళ్ళిళ్ళు మానివేయడం.
- గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిరక్షణకై తరచు డాక్టరు సలహాలను పాటించడం.
- శిక్షణ పొందిన డాక్టరు మరియు నర్సులతోనే ప్రసవం చేయించుకోవడం.
- సమయానుసారంగా శిశువుకు టీకాలు వేయించడం.
- పెద్ద శబ్దాలు వచ్చు పరిసరాల్లో పనిచేయవలసి వచ్చినప్పుడు చెవుల రక్షణను పాటించడం లేక 'చెవి తొడుగులను' వాడడం.
- చెవికి సంబంధించిన రోగాలను అశ్రద్ధ చేయకుండా డాక్టరుకు చూపించడం.
- చెవిలో పుల్లలు పెట్టుకోవడం, వేడి నూనె, పసరు పోసుకోవడం లాంటివి చేయకుండా ఉండడం.
- డాక్టరు సలహా లేనిదే మందులను వాడకుండడం.

శ్రవణలోపాన్ని చిన్న వయసులో గ్రహించనిచో
పూర్తి మూగతనము, మాటలాడటంలో లోపాలకు
దారితీస్తుంది కనుక తొందరగా చెవి లోపాన్ని
గుర్తించి జాగ్రత్త వహించండి.

చెవిటితనం రావడానికి ఇంకా ఎన్నో కారణాలు ఉన్నాయి. చెవిటితనానికి గురికాకుండా ఉండాలంటే మీకు దగ్గర్లో ఉన్న ఇ.ఎన్.టి. స్పెషలిస్టుని గాని లేక ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని గాని సంప్రదించండి. మీకు ఇంకా వివరాలు కావలెననిన మా చిరునామాకు సంప్రదించగలరు.

'గ్లో' అనే స్వచ్ఛంద సంస్థ వారి శ్రవణ్ ప్రాజెక్ట్ ద్వారా కేవలం ప్రజలలో అవగాహన తేవడంతోనే పరిమితము కాకుండా ఉచితంగా శ్రవణయంత్రాలు ఇవ్వడం, ఆపరేషన్లకు తగినంతగా సహాయం చేయడం లాంటి సేవలు నిస్వార్థంగా సంఘపరంగా చేస్తోంది. ఈ సంస్థకు సహాయం చేయదలచిన వారు కూడా మా చిరునామాకు సంప్రదించగలరు.

GLOW

గౌతు లచ్చన్న బలహీన వర్గాల సంస్థ (గ్లో)
డోర్ నెం. 7-5-64, ప్లాట్ నెం. 48,
పాండురంగపురం, మెయిన్ రోడ్
విశాఖపట్నం - 530 003, ఆంధ్రప్రదేశ్

**Gouthu Latchanna Organisation for Weaker Sections**
Door No. 7-5-64, Plot No. 48,
Pandurangapuram,
Visakhapatnam – 530 003, A.P.

Web : www.glowfoundations.com
E-mail : contact@glowfoundations.com
Cell : 9490690483